


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి

మెదక్

సంగారెడ్డి

సిద్దిపేట
శనివారం 26 ఏప్రిల్ 2025

# విదేశీ ప్రతినిధుల పర్యటన





మిగతా 5లో

# సూర్య కథనానికి స్పందన

## గుడి భూమి కబ్జా కథనంపై మున్సిపాలిటీ అధికారుల చర్య



సంగారెడ్డి మేజర్ న్యూస్....."గుడి భూమి కబ్జా" అనే సూర్య కథనానికి అధికారులు తక్షణమే స్పందించారు. శాంతినగర్ 6వ వార్డులో హనుమాన్ గుడి సమీపంలో ప్రభుత్వ భూమిపై అక్రమంగా నిర్మించిన గృహాలను మున్సిపాలిటీ అధికారులు శుక్రవారం కూల్చివేశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కమిషనర్ మాట్లాడుతూ, "ప్రభుత్వ భూములపై నిర్మాణాలు చట్ట విరుద్ధం. మున్సిపాలిటీ యొక్క అనుమతులతోనే నిర్మాణాలు చేపట్టాలి," అని స్పష్టం చేశారు.కాగా, ఈ చర్యలపై కాలనీ వాసులు స్పందించారు. స్థానిక నివాసితులు వెంకటేష్, శివ మాట్లాడుతూ, "హనుమాన్ మందిర్ సమీపంలోని రోడ్డుపై ఉన్న కొన్ని అక్రమ గృహాలు మాత్రం పూర్తిగా తొలగించలేదు," అంటూ ఆరోపించారు. అంతేకాకుండా అక్రమంగా నిర్మించిన వ్యక్తులు అధికారులను, పోలీసులను అడ్డుకున్నట్లు కూడా ఆయన తెలిపారు.


సూర్య
15 వ వసంతంలోకి
గుడి భూమి కబ్జా



అదే సమయంలో కాలనీవాసులు మున్సిపాలిటీ అధికారులను కోరుతూ, "దేవాలయం సమీప రోడ్డుపై నిర్మించిన అన్ని అక్రమ కట్టడాలను పూర్తిగా తొలగించాలి," అని విజ్ఞప్తి చేశారు.ఈ విషయమై కలెక్టర్ స్పందించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా రోడ్డుపై ఉన్న కట్టడాలను పూర్తిగా తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుంది

- రైతు సంక్షేమ కోసం అహర్నిశలు కృషి : శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు



మిగతా 8లో

# డిజిటల్ లైబ్రరీని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




మిగతా 8లో

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం : దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



తోగుట , మేజర్ న్యూస్.......మండల కేంద్రంలో 8 లక్షల 77 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం రోజున అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం అని ఎన్నడూ లేని విధంగా దుబ్బాక నియోజకవర్గంలో నిరుపేదలకు చెక్కులు అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని తెలియజేసారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, మాజీ ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి,దుబ్బాక కాంగ్రెస్ పార్టీ కో ఆర్డనేటర్ విజయ్ రెడ్డి ( అమర్) మండల పార్టీ ఉపాధ్యక్షులు బెజ్జనబోయిన అనిల్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, భూపాల్ రెడ్డి,సోలిపేట ప్రసాద్ రెడ్డి, పంది రాజు,కొంగరి నర్సిములు,ఉపలయ్య,భూపాల్ రెడ్డి, శ్రీనకర్ రెడ్డి, దేవునూరి పోచయ్య, ఓలపు నారాయణ,నర్సిములు గౌడ్,జీడిపల్లి స్వామి,SC సెల్ అధ్యక్షులు కృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, భానుచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# హద్దులు మీరుతున్న మైనింగ్ మాఫియా

### - చెరువులను మింగేస్తున్న క్రషర్లు - గ్రామాల్లో నీటి కోసం వింత పోరాటం
### - నిబంధనలపై మైనింగ్ వ్యాపారుల హస్తక్షేపం





కంది సూర్య మేజర్ న్యూస్: "కుంటల్లో నీళ్లు కనిపించాలి గాని, ఇప్పుడు మట్టి కనిపిస్తోంది... నీరు అడిగిన పిల్లలకి చెంత చూపించే చెరువులు ఇప్పుడు నేలమట్టమవుతున్నాయి." -ఇదే వేదన, ఇదే వాస్తవం కంది మండలంలోని ఎర్దనూర్, బ్యాతోల్, ఆరట్ల వంటి పలు గ్రామాల్లో. ఇప్పటికే ఎండాకాలం తీవ్రత ఎక్కువ. భానుడి భగభగలతో చెరువులు, కుంటలు అడుగంటి పోతున్నాయి. కానీ ప్రకృతి కాకుండా మానవ తప్పిదాలతో వాటి ఆవిర్భావమే లేకుండా పోతున్నట్లు గ్రామస్థుల వాపోళ్లు చెబుతున్నాయి. ఇదంతా క్రషర్ వ్యాపారుల దౌర్జన్యం కారణంగా జరుగుతోంది.

నియమాలకు నిప్పుతెగిస్తూ... కంది మండలంలోని పలు ప్రాంతాల్లో క్రషర్ యంత్రాలను నిబంధనల మేరకు స్థాపించాల్సిన అవసరం ఉండగా, నిర్వాహకులు అధికారుల మౌనానుమతితో దారితప్పిన మార్గంలో వ్యవహరిస్తున్నారు. మైనింగ్ చేసేందుకు కొన్ని భూములకు మాత్రమే అనుమతులు పొందారు. కానీ, ఆ పక్కనున్న చెరువులు, కుంటల్ని మట్టితో నింపుతూ, మైనింగ్ వ్యర్థాలను పారేస్తూ నీటి వనరుల్ని నాశనం చేస్తూ ఉన్నారు. ప్రజలతో సమావేశాలు నిర్వహించి మూడు క్రషర్లకు మాత్రమే అనుమతి ఇచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు పదుల సంఖ్యలో క్రషర్లు ఎలా నడుస్తున్నాయన్న ప్రశ్నకి సమాధానం చెప్పలేదు. "పదిఎకరాల లోపు భూములకు ప్రజల అనుమతి అవసరం లేదు" అన్న నిబంధనను అడ్డుపెట్టుకుని అక్రమంగా వ్యాపారం కొనసాగిస్తున్నారని స్థానికుల ఆరోపణ.

**చెరువుల పాలిట శాపంగా మారిన క్రషర్లు**

ఎర్దనూర్, కుమ్మరోని కుంట, తూముకుంట వంటి చెరువులు గతంలో రైతులకి తాగునీటి, సాగునీటి అవసరాలకు ఆధారంగా ఉండేవి. ఇప్పుడు అవే చెరువుల్లో మైనింగ్ వాసనలు, డస్ట్ మూటలు. పక్కన ఉన్న పొలాలకి నీరు పోసే బోర్లు అడుగంటిపోవడం వల్ల పంటల పతనం పెరిగింది. వ్యవసాయానికి నీరు లేక రైతులు ఎదుర్కొంటున్న వేదన ఊహకు అందదు.

**అధికారుల మౌనం – వ్యాపారుల విజయగాథ**

ప్రజలు, పర్యావరణ సంఘాలు, రైతులు –ఎవరు ఫిర్యాదు చేసినా, ఎన్ని సార్లు చేసినా ప్రభుత్వ శాఖలు స్పందించలేదు. రెవెన్యూ, నీటిపారుదల, మైనింగ్ శాఖల మధ్య సమన్వయం లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. కొన్ని శాఖలపై మైనింగ్ లాబీల ప్రభావం ఉన్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. పర్యావరణానికి పెరుగుతున్న పతనం

చెరువులు కేవలం నీటి నిల్వలు మాత్రమే కాదు – అవి జీవవైవిధ్యానికి పుట్టినిల్లులు. పక్షులు, చిన్నజీవులు, మత్స్యాలు ఇవన్నీ నశించిపోతున్నాయి. నేలలో తేమ తగ్గుతోంది. భూగర్భ జలాలు మరింత దిగజారిపోతున్నాయి. పర్యావరణ ప్రేమికులు చెబుతున్నారు – ఇది కేవలం గ్రామ సమస్య కాదు – ఇది భవిష్యత్ సమస్య.

**ప్రజల డిమాండ్ –కచ్చితంగా చర్యలు కావాలి**

ప్రస్తుతానికి గ్రామస్తులు కోరేది ఒకటే – అక్రమంగా నడుస్తున్న క్రషర్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలి. చెరువులు, కుంటలు పునరుద్ధరించాలి. ప్రజల మౌనాన్ని బలంగా తీసుకోకుండా ప్రభుత్వం స్పందించకపోతే, రేపు నీటి కోసం పల్లెలు రణరంగాలుగా మారే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు."నీటిని అమ్ముకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయి!ఇదే మాట చెబుతున్నాడు ఆరట్ల గ్రామానికి చెందిన ఓ రైతు. "మా బిడ్డలు చెరువు నీళ్ళు చూసి పెరిగే రోజులు పోయాయి. ఇప్పుడు వాటర్ ట్యాంకర్ల కోసం ఎదురు చూడాల్సిన స్థితిలో ఉన్నాం," అంటాడు అతడు. ఇదే దురదృష్టకర వాస్తవం %-% జల సిరులకు భూమిలో చోటే లేదని చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్న ఆందోళన పెరుగుతోంది.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన
## : రాష్ట్ర చీఫ్ రీజనింగ్ అధికారి

మేజర్ న్యూస్,నంగునూరు: సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని ముండ్రాయి, పాలమాకుల ఐకేపీ సెంటర్లను రాష్ట్ర చీఫ్ రైజనింగ్ అధికారి, ఐఏఎస్ అధికారి ఫణీందర్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు సెంటర్లను డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ జయదేవ్ ఆర్యా, అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ మధుసూదన్, డీఎస్వో తనూజా, డీ ఎం ప్రవీణ్ తదితరులతో కలిసి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఏమైనా ఇబ్బందులు తలెత్తుతున్నాయా అనే విషయాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు ప్రక్రియ ఎలా జరుగుతుంది, ధాన్యం దిగుమతి చేసుకోవడంలో మిల్లర్ల ద్వారా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఐకేపీ అధికారులను, సెంటర్ నిర్వాహకులను ఆరా తీశారు. ఈ సందర్భంగా ఫణిందర్ రెడ్డి రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ యాసంగి సీజన్ లో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం అయ్యాయని చెప్పారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి సమస్యలను తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు ప్రక్రియ సాఫీగా



సాగుతోందని, రైతులకు సంబంధించిన కొన్ని సమస్యలు తమ దృష్టికి వచ్చాయని తెలిపారు. వాటిని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు. వాటి పరిష్కార దిశగా చర్యలు చేపడుతామని చెప్పారు. కార్యక్రమంలో ఏపిఎం మహిపాల్, సీసీ లింగం పలువురు పాల్గొన్నారు.

## ఎర్లీ బర్డ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి
## గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ జైత్రమ్ నాయక్



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలో ఎర్లీ బర్డ్ స్కీం లో ఇప్పటివరకు ఒక్క కోటి 71 లక్షల 80వేల 854 రూపాయలు వసూలు చేసినట్లు గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ జైత్రమ్ నాయక్ తెలిపారు. మొత్తం పన్ను డిమాండ్ ఐదు కోట్ల 80 లక్షల 27 వేల 596 రూపాయలకు గాను 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఏప్రిల్ నెల నేటి వరకు పన్ను వసూలు 28% శాతం ఆస్తి పన్ను వసూలు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం కల్పించిన ఎర్లీ బర్డ్ స్కీం ను పారిశ్రామికవేత్తలు, గృహ యజమానులు మరో ఐదు రోజుల వ్యవధిలో 5% రాయితీతో పన్ను చెల్లించే అవకాశం ఉందని తెలిపారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ ఆర్ ఓ మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైజింగ్ ఇండియా వేసవి శిక్షణ శిబిరం



వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్ : వట్టిపల్లి మండలం ,మరవెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 25- 4- 25 నుండి 13- 5 -25 వరకు. 7 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల బాలబాలికలకు వేసవి శిక్షణ శిబిరము ఎంఈఓ గోపాల్ రెడ్డి శుక్రవారం నాడు ప్రారంభించినారు. విద్యార్థులలో గల నైపుణ్యం ,సృజనాత్మకతను, గుర్తించి, వారికి అభిరుచి గల అంశంలో శిక్షణ ఇవ్వబడును. శిక్షణాంశములు,సంగీతం, నృత్యం, చిత్రలేఖనం ,చదరంగం, కుట్లు అల్లికలు ,కరాటే, టిఎల్ఎం తయారీ, స్టోరీ టెల్లింగ్ ,వ్యక్తి వికాసం, మొదలగు అంశాలలో శిక్షణ ఇవ్వబడును. మండల ఎంఈఓ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ! విద్యార్థులు ఈ సదవకాశం ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు సహకరించాలన్నారు. పేర్లు నమోదు కొరకు, 9 9 4 91 1 0 7 3 0 బి6 3 0 0 9 8 8 3 8 1 నంబర్లకు ఫోన్ చేయగలరని ఎంఈఓ గోపాల్ రెడ్డి తెలియజేసినారు .ఇట్టి సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి,నాగిరెడ్డి, ఎంఈఓ గోపాల్ రెడ్డి, సంగమేశ్వర్ అడ్వకేట్, అధ్యాపకులు చంద్రకాంత్, సాయిలు ,నర్సింలు, సిద్దేశ్వర్ సిఆర్ పి ,సంగమేశ్వర్ ఆర్పి ,మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వ్యక్తి మృతి

ములుగు మేజర్ న్యూస్: ములుగు గ్రామ శివారులోని కపిల్ కందురి ఫామ్ హౌస్ లో సెక్యూరిటీ వాచ్మెన్ గా విదులు నిర్వహిస్తున్న వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు . ములుగు ఎస్సై సిహెచ్ విజయ్ కుమార్ వివరాల ప్రకారం బీహార్ రాష్ట్రానికి చెందిన రాం సంగోచ్ రాయ్ తండ్రి రామ్ జలం రాయ్ వయసు 62 సంవత్సరాలు కులం యాదవ్ వృత్తి సెక్యూరిటీ వాచ్మెన్, గ్రామం మాసూం నగర్ సీతా మరి జిల్లా బీహార్ రాష్ట్రం, గారు గత రెండున్నర సంవత్సరాల క్రిందట ములుగు గ్రామ శివారులో హైదరాబాద్ కు చెందిన కపిల్ కందురి ఫామ్ హౌస్ లో సెక్యూరిటీ వాచ్మెన్ గా పనిచేస్తు అక్కడే ఉంటున్నాడు. శుక్రవారం నాడు ఉదయం అందదా 7 గంటలకు తను పనిచేసే ఫామ్ హౌస్ లో చనిపోయినాడు అని , అతని బంధువు సుశీల్ రాయ్ తండ్రి విశ్వంత్ రాయ్ వచ్చి చూసేసరికి నిజంగానే చనిపోయి ఉన్నాడని తెలిపారు . అయితే రాం సంఘోజ్ రాయ్ కి గత కొద్ది సంవత్సరాల నుండి అనారోగ్యంతో బాధపడుతున్నాడని , అట్టి అనారోగ్యాల కారణం వల్ల చనిపోయినాడు అని సుశీల్ రాయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు పరిచి పరిశోధన ప్రారంభించిన పోలీసులు

## పదోన్నతులు బాధ్యతను పెంచుతాయి: పోలీస్ కమీషనర్ అనురాధ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : హెడ్ కానిస్టేబుల్ నుండి ఏ ఎస్ ఐ గా పదోన్నతి పొంది జిల్లా పరిధిలోని హుస్నాబాద్ ,బెజ్జంకి, చిన్నకోడూరు పోలీస్ స్టేషన్ లలో విధులు నిర్వహిస్తున్న సంపత్ రెడ్డి,మహమ్మద్ మాక్సదు అలీ ,సంపత్ కుమార్ శుక్రవారం రోజున మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ అనురాధ ను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ వారిని అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయన్నారు. పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలు లభిస్తాయని తెలియజేశారు, హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ గా ప్రమోషన్ రావడంతో ఆనందం వ్యక్తం చేసి ఉన్నత అధికారులకు ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసిపి మధు, హుస్నాబాద్ ఏసిపి సతీష్, టాస్కోర్స్ ఏసిపి రవీందర్, తెలంగాణ రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి. పాల్గొన్నారు.

## కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి

**: మే20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి**



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: ఎన్డీఏ మోడీ ప్రభుత్వం కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు.శుక్రవారం కుకునూరుపల్లి ప్రభుత్వ ఫంక్షన్ హాల్లో సిఐటియు మండల విస్తృత సమావేశం భోగి సాయికుమార్ అధ్యక్షతనలో నిర్వహించడం జరిగినది.ఈసందర్భంగా సందబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ,మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె గ్రామీణభారత్ బంద్లోసంఘటిత,అసంఘటితరంగా కార్మికుల ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులు ఉద్యోగస్తులు వివిధ తరగతుల ప్రజలు ఈసమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ల కనుకూలంగా నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చే లేబర్ హక్కులను కాలరాస్తుందని మండిపడ్డారు.భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 78సంవత్సరాల తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు వాటిలిందన్నారు.12గంటల పనిని చట్టబద్ధం చేస్తున్నారని,సామాజిక భద్రత పథకాలకు నిధులు తగ్గిస్తుందని కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ను కఠిన తరం చేసి కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు బరితెగించిందని మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వము కార్మికులకు రోజు కూలి రూ.178/- సరిపోతాయని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.అదే ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు ఈ 178తో సరిపెట్టుకోగలరా అని ప్రశ్నించారు.కార్మికులకు కనీస వేతనాలు.26000 అమలు చేయాలని,ఈఎస్ఐ,పీఎఫ్,గుర్తింపు కార్డులు,నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని,ఉపాధి హామీ కార్మికుల సంవత్సరానికి పని దినాలను తగ్గిస్తున్నారని కేంద్రం బడ్జెట్లో కోతలు విధించి కార్మికులకు పని కల్పించకుండా పనిలేదనే కొంటిచాకులు చెబుతుందన్నారు 200 రోజులు పని కల్పించి రోజుకు రూ.600 అమలు చేయాలని,కేంద్ర ప్రభుత్వ విధానాలపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడితీసుకురావాలన్నారు.తెలంగాణ ప్రభుత్వం కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనాలు అమలు చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో సిఐటియు కుకునూరు పల్లి,కొండపాక మండల కన్వీనర్,జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల జిల్లా నాయకులు జాలిగామ ప్రభాకర్, మరాటి కృష్ణమూర్తి గ్రామపంచాయతీ వర్కర్స్, హమాలీ కార్మికులు,మధ్యాహ్న భోజన కార్మికులు వివిధ ప్రజా సంఘాల కార్మికులు ఫోటోల నరహరి, మీసా ఐలయ్య, దాసరి స్వామి,కనకయ్య,సాయిలు, నాగరాజు,లక్ష్మణ్,రవి,బిక్షపతి, నర్సింలు,ఉప్పలయ్య,మహేష్,గణేష్,సురేందర్,చరకొండ లక్ష్మి,గుండెల్ని లక్ష్మి,వెంకటమ్మ, భాగ్యమ్మ,రాజమణి,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ సభను విజయవంతం చేయండి



రామాయంపేట మేజర్ న్యూస్ : ఈనెల 27న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠా రెడ్డి తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2001లో గులాబీ జెండాను పట్టుకుని వెళ్ళిన కేసీఆర్ 14 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో ఢిల్లీ నాయకుల మెడలో వంచి ఎంతోమంది అమరవీరుల త్యాగఫలంతో తెలంగాణ రాష్ట్రానికి సాధించుకున్నామన్నారు.దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిన ఘనత కెసిఆర్ కి దక్కుతుందన్నారు. మొన్న జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో తెలంగాణ ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ యాడాదిన్నర పాలనలోనే ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందన్నారు. తెలంగాణలో మరొకసారి కెసిఆర్ ని మళ్లీ ముఖ్యమంత్రి గా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు కెసిఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే పోలీసులు పట్టించుకోవడం దారుణమన్నారు.అభివృద్ధిపై ప్రశ్నిస్తే బిఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్టులు చేయడం ఖండిస్తున్నామన్నారు. అధికార పార్టీకే అధికారులు మొగ్గు చూపడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు నాగరాజు, సొసైటీ చైర్మన్లు బాపురెడ్డి,కొండల్ రెడ్డి,మాజీ సర్పంచ్ సంగుస్వామి,అరుణ్ కుమార్,తిరుమల గౌడ్, దయాకర్, మాజీ కో ఆప్షన్ గౌస్,రంజిత్ గౌడ్, దుబ్బ రాజా గౌడ్, పున్న వెంకటస్వామి, లక్ష్మీ నర్సింలు, రాములు గౌడ్, గోపరి నర్సింలు, మావురం రాజు,నగేష్,బాల్ రెడ్డి,మైపాల్, పెంటయ్య, కైలాస్,వెంకట్ గౌడ్, మాధవరెడ్డి, కొమురయ్య, కనకరాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కుంకుమార్చన కార్యక్రమం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం పెద్దమ్మ తల్లి ఆలయంలో ముదిరాజ్ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ పురోహితులు వేలేటి లక్ష్మణ శాస్త్రి మాట్లాడుతూ లోక కళ్యాణార్థం పెద్దమ్మ ఆలయ మండపంలో గ్రామ ముత్తైదుల చేత కుంకుమార్చన కార్యక్రమం చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పంజా బాబు,ఉపాధ్యక్షులు మాసులనాగరాజు, కోశాధికారి రెడ్డి రాకేష్,మాజీ అధ్యక్షులు జలపోచయ్య,మాసుల కర్ణాకర్,జిపిస్వామి,తమ్మలి రమేష్,పంజా నవీన్, చెంద్రం, జాల రవి, గేరిగంటి బాబు,పున్న వెంకటస్వామి,రాజు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్





సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఆర్టీసీలో సురక్షితమైన ప్రయాణంతో పాటు భద్రత,భరోసా ఉంటుందని సిద్దిపేట ఆర్టీసీ డిపో మేనేజర్ రఘు అన్నారు.కామారెడ్డి జిల్లా ప్రయాణికురాలు సిద్దిపేట ఆర్టీసీ డిపోకు చెందిన టి ఎస్ 36 టి 1586 బస్సులో కామారెడ్డి నుంచి ముస్తాబాద్ కు ప్రయాణం చేస్తూ ముస్తాబాద్ లో బస్సు దిగే క్రమంలో తన పర్సును బస్సులో మర్చిపోయింది. అందులో 10 గ్రాముల బంగారం,10 వేల నగదు ఉన్న పర్సును గమనించిన బస్సు కండక్టర్ వేణుగోపాల్-290410 పర్సును సిద్దిపేట ఆర్టీసీ బస్టాండ్ స్టేషన్ మేనేజర్ కు అందచేశారు.సిద్దిపేట డిపో మేనేజర్ స్టేషన్ మేనేజర్ బాలకిషన్ పోలీస్ సెక్యూరిటీ సురేష్ ఆధ్వర్యంలో బాధితురాలు వడియక నిరజ భర్త కృష్ణారెడ్డి,పెద్ద వాల్గోట్ గ్రామం సిరికొండ మండలం వారికి పర్సును అందజేశారు.ఈ సందర్భంగా బాధితురాలు మాట్లాడుతూ బంగారు ఆభరణాలు,నగదు మొత్తం కలిపి సుమారు రూ.1,10,000 వేలు విలువ గలిగిన పర్సును తమకు అప్పగించినందుకు డిపో మేనేజర్ కు కృతజ్ఞతలు తెలిపారు.తాను ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయకుండా ఉంటే నష్టం జరిగేదని చెప్పారు.

## మునిపల్లి లో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చైర్మెన్



మునిపల్లి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన మునిపల్లిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని పిఎసిఎస్ చైర్మన్ పద్మ దుర్గయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ దుర్గయ్య మాట్లాడుతూ .. రైతులు సకాలంలో జొన్నలను తేమశాతం 14 శాతం మించకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఆయన సూచించారు. క్వింటాలుకు రూ.3371 మద్దతు ధర ప్రభుత్వం చెల్లిస్తుందని ఆయన తెలిపారు. ఎకరానికి 14 క్వింటల జొన్నలు కొనుగోలు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనిత రెడ్డి, పెద్దచెల్మెడ సొసైటీ కార్యదర్శి శివకుమార్ రెడ్డి, డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ముష్కర మూకల దాడిని ఖండించాలి

**: ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు అమీర్ ఖాన్**



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని యువకులు మత పెద్దలతో కలిసి ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు అమీర్ ఖాన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు.పట్టణంలోని స్థానిక మసీదులో ప్రార్థన అనంతరం కాశ్మీర్లో ముష్కర మూకల దాడిని తీవ్రంగా వ్యతిరేక్రిస్తు నిరసన చేపట్టారు.అనంతరం అమీర్ ఖాన్ మాట్లాడుతూ... అమాయకుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఉగ్రవాదుల చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు.ఈ భూమిపై జీవించే హక్కు ప్రతి ఒక్కరిపై ఉందని అలాంటి హక్కులను హరించే ఉగ్రవాదులను ఉపేక్షించకూడదని పేర్కొన్నారు. కశ్మీర్ పహల్గాం లో ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పోరాడడానికి ముస్లిం యువత ముందుకు వస్తారని , మిలిటరీలో ముస్లిములకు స్థానం కల్పించి పాకిస్తాన్ తో పోరాడడానికి అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ముస్లిం సంఘాల మత పెద్దలు, ముస్లిం యువజన నాయకులు, ఎండి జహీర్ ముల్తాని, ఎండి ఇర్ఫాన్, యువకులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో ముమ్మరంగా రెడ్ క్రాస్ సేవలు

◆ చిన్న శంకరంపేట గ్రామంలో మెగా వైద్య క్యాంపు విజయవంతం ◆ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సందర్శన ◆ క్యాంపు పట్ల హర్షం

రామాయంపేట మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ముమ్మరంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆ సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగం శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం నాడు చిన్న శంకరంపేట మండల కేంద్రంలో తుప్రాన్ వి ఎస్ టి ఇండస్ట్రీస్ సహకారంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో పాల్గొని ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.. చిన్న శంకరంపేట గ్రామంలో మెగా వైద్య క్యాంపును



నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. అనంతరం రెడ్ క్రాస్ సోసైటీ జిల్లా చైర్మన్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి, మేనేజ్మెంట్ కమిటీ సభ్యుడు దేమే యాదగిరి మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు, మెగా వైద్య క్యాంపులు, ఇతర సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కాగా చిన్న శంకరంపేట గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య మెగా క్యాంపుకు అక్కడి ప్రజల నుండి మంచి స్పందన లభించింది. మేడ్చల్ మెడిసిటీ ఆసుపత్రికి చెందిన డాక్టర్లు ప్రవళిక, సంజన, నీరజ, దీక్షిత, సుప్రియ, సౌజన్య, హర్ష, తేజస్విని, అశ్విక శిబిరములో పాల్గొని పేషెంట్లకు వైద్య సేవలు అందించారు. అంతేకాకుండా పి హెచ్ సి కి చెందిన డాక్టర్లు ఉదయ్, మెడికల్ స్టాఫ్ కుమారి,నందిని,బుజ్జి, , మాధవి,లలిత,రేణుకా పాల్గొన్నారు. అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. సుమారు 100 మందికి పైగా రోగులు వివిధ రకాల పరీక్షలను చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్



చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా కార్యదర్శి టి సుభాష్ చంద్రబోస్, కోశాధికారి డి.జి.శ్రీనివాస శర్మ, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు దేమే యాదగిరి, రేషన్ డీలర్ తోట శ్రీనివాస్ గుప్తా, మద్దెల సత్యనారాయణ, జీడి తిరుపతి, N. మాధవరెడ్డితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.




**రెడ్ క్రాస్ సేవల పట్ల ఎమ్మెల్యే హర్షం..**

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మెగా వైద్య ఆరోగ్య శిబిరాన్ని సందర్శించారు. రెడ్ క్రాస్ సంస్థ వారు గ్రామీణ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయం అన్నారు.. చిన్న శంకరంపేట లో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో చేపట్ట బోయే కార్యక్రమాలకు తమ సహకారం ఉంటుందని తెలిపారు

# పెండింగ్ కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించిన : పోలిస్ కమీషనర్.అనురాధ

- సిసిటిఎన్ఎస్ డాటా ప్రకారం క్రైమ్ రివ్యూ
- ప్రతి అంశాన్ని సీసీటీఎన్ఎస్ డాటాలో పొందుపరచాలి
- నూతన టెక్నాలజీ ఉపయోగించడం నేర్చుకోవాలి
- ప్రతి దరఖాస్తు పై విచారణ జరిపి వెంటనే కేసు నమోదు చేయాలి
- ఫిర్యాదుదారుల మర్యాదకు భంగం కలిగించరాదు
- మహిళల రక్షణకు పెద్దపీట వేయాలి
- కేసులలో పరిశోధన పారదర్శకంగా ఉండాలి

0సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిసిటిఎన్ఎస్ డాటా ప్రకారం క్రైమ్ రివ్యూ నిర్వహించడం జరుగుతుందని పోలీస్ కమీషనర్ అనురాధ అన్నారు.శుక్రవారం రోజున హుస్నాబాద్ డివిజన్ పోలీస్ అధికారులతో కమీషనర్ కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అంశాన్ని సీసీటీఎన్ఎస్ డాటాలో పొందుపరచాలని సూచించారు, నూతన టెక్నాలజీ ఉపయోగించడం నేర్చుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు, ప్రతి దరఖాస్తు పై విచారణ జరిపి వెంటనే కేసు నమోదు చేయాలన్నారు. కేసు నమోదు చేయడంలో ఎలాంటి జాప్యం జరిపిన శాఖపరమైన చర్యలు తప్పవని



హెచ్చరించారు. వేసవికాలం అయినందున పెట్రోలింగ్, బ్లూ క్లోడ్స్ రాత్రి సమయంలో బాగా నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. సస్పెక్ట్, రౌడి, కేడి డిసి వారిని తనిఖీ చేసి వారిపై నిఘా ఉంచి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. సిటిజన్ ఫీడ్బ్యాక్ పై ఫిర్యాదుదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాల గురించి ప్రజలకు తెలియపరచి గ్రామాలలో పట్టణాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు, రోడ్లపై ధాన్యం ఆరబెట్టవద్దని అడవి పందుల నుండి రక్షించడానికి కొంతమంది రైతులు చుట్టూ కరెంటు వైర్లు వేస్తున్నారు వారందరిని పిలిపించి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని అవగాహన కల్పించాలని సూచించారు, పోలీస్ అధికారులు సిబ్బంది తరచుగా



గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరచుకొని గ్రామాలలో పట్టణాలలో డ్రగ్స్ సైబర్ నేరాలు రోడ్డు ప్రమాదాలు ఆత్మహత్యలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఎస్ఓపి ప్రకారం కేసుల పరిశోధన ఉండాలనీ, కేసులలో పరిశోధన పారదర్శకంగా ఉండాలనీ, ఫిర్యాదుదారుల మర్యాదకు భంగం కలిగించవద్దనీ, మహిళల రక్షణకు పెద్దపీట వేయాలన్నారు. ఫోక్సో/క్రైమ్ అగ్నెస్ట్ ఉమెన్ కేసులలో నిందితులను వెంటనే అరెస్టు చేసి 60 రోజుల లోపు కేసు పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు.గంజాయి ఇతర మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణిచివేయాలనీ తెలిపారు. దొంగతనాల నివారణ గురించి ప్రత్యేక చర్యలు చేపట్టాలనీ, రాత్రి సమయాలలో బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ అధికారులు సిబ్బంది నిరంతరంగా విధులు నిర్వహించాలన్నారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే రెస్పాండ్ అయి సాధ్యమైనంత త్వరగా సంఘటన స్థలానికి వెళ్లి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను విచారణ చేసి త్వరగా డిస్పోజల్ చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో హుస్నాబాద్ ఏసిపి సతీష్, హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, చేర్యాల సిఐ శ్రీను, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, ఏఓ యాదమ్మ, సూపరిండెంట్ మమ్మద్ ఫయాజుద్దీన్, హుస్నాబాద్ డివిజన్ ఎస్ఐలు మహేష్, అభిలాష్, విజయ్ భాస్కర్, నిరేష్, షేక్ మహబూబ్, రాజు, కోర్టు మానిటర్ ఎస్ఐ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రభుత్వ నిర్లక్ష్యం

## - హరీశ్ రావు, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే



మేజర్ న్యూస్,నంగునూర్: వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు మండి పడ్డారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని పాలమాకుల గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వడ్ల కొనుగోలు తీరుపై రైతులను ఆరా తీశారు. కొనుగోలు కేంద్రంలో సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట వంటి జిల్లాల్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడం వల్ల రైతులు దళారులకు అమ్ముకుంటున్నారని చెప్పారు. క్వింటాలుకు రూ.2,320లు మద్దతు ధర రావాల్సి ఉండగా దళారులకు రూ.రెండు వేల నుండి రూ.2,100లకే అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలు, వడగండ్ల వానల భయంతో రైతులు కల్లాల్లో ధాన్యాన్ని దళారులకు అమ్ముకునే దుస్థితి నెలకొందన్నారు. గత ఏడాది వానాకాలంలో మొత్తం 1.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామని చెప్పి కేవలం 52 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే ప్రభుత్వం సేకరించారని చెప్పారు. మిగతా 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని బయట వదిలి వేసిందన్నారు. అంటే మూడు వంతుల్లో ఒక వంతు మాత్రమే కొనుగోలు చేసిందని చెప్పారు. రెండొంతుల ధాన్యాన్ని రైతులు తక్కువ ధరకు అమ్ముకున్నారని తెలిపారు. యాసంగి పంట కొనుగోళ్లలో ప్రభుత్వం అదే నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోందని విమర్శించారు. ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వమని, రుణ మాఫీ చేస్తామని చెప్పి సగం మంది రైతులకు చేయలేదని విమర్శించారు. రైతుబంధును వానాకాలంలో ఎగ్గొట్టిందని అన్నారు. యాసంగిలో రెండు మూడు ఎకరాలకు మాత్రమే ఇచ్చారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అకాల వర్షాలు, గాలి దుమారం వల్ల మూడు నాలుగు లక్షల ఎకరాల్లో పంట దెబ్బతిన్నదని అన్నారు. ఎకరానికి రూ.20 వేల పంట పరి హారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ల ద్వారా నివేదిక తెప్పించుకొని రైతులను ఆదుకోవాలని కోరారు. పాలమాకుల వడ్ల కొనుగోలు కేంద్రంలో వడ్లు కొని వారం రోజులు అయినా రైతులకి డబ్బులు చెల్లించ లేదని ఆరోపించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 48 గంటల్లో రైతులకు డబ్బులను అకౌంట్లో వేస్తున్నామని హైదరాబాద్ లో చెప్పున్నప్పటికీ వాస్తవ పరిస్థితులు విరుద్ధంగా ఉన్నాయన్నారు. గోనె సంచులు నాణ్యంగా లేకపోవడం వల్ల హమాలీలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. తూకంలో క్వింటాలుకి రెండు కిలోలు తరుగు తీస్తున్నారని ఆరోపించారు. అటు అకాల వర్షాలు, ఇటు రైతు బంధు, మద్దతు ధర రాక ఇబ్బందులు పడుతున్న రైతాంగాన్ని వెంటనే ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రవేశ పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ ఎస్ సెక్షన్ అమలు

## : పోలీస్ కమీషనర్.అనురాధ

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: ఈ నెల 27 న తెలంగాణ మోడల్ స్కూల్ 6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు జరుగనున్న ప్రవేశ పరీక్ష కేంద్రాల వద్ద బిఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ అమలు లో ఉంటుందని సిపి అనురాధ శుక్రవారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. ఉదయం 8.00నుండి సాయంత్రం 6:00 గం: వరకు అమల్లో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలని, మరియు పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ఐదుగురు కానీ అంతకంటే ఎక్కువ మంది కానీ గుమిగూడ వద్దని, మరియు పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు సంబంధిత పోలీస్ అధికారులు పరిక్ష సమయంలో పెట్రోలింగ్ చేయలని, పరిక్ష కేంద్రాల వద్ద పట్టిఇష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ పరీక్షా సమయానికే అరగంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా ఎంట్రన్స్ టెస్ట్ రాయాలని సూచించారు.

**పరీక్షా కేంద్రాల వివరాలు**

**టిజిఎంఎస్ లచ్చపేట, (ఏ) సెంటర్ దుబ్బాక మండలం , టిజిఎంఎస్ లచ్చపేట, (బి) సెంటర్ దుబ్బాక మండలం,టిజిఎంఎస్ ఇర్కోడ్ సిద్దిపేట రూరల్ మండల్ , టిజిఎంఎస్ ఇబ్రహీం నగర్ చిన్నకోడూరు మండల్ , టిజిఎంఎస్ బెజ్జంకి, టిజిఎంఎస్ సముద్రాల కోహెడ మండల్ ,టిజిఎంఎస్ హుస్నాబాద్,టిజిఎంఎస్ అక్కెనపల్లి నంగునూరు మండల్ , టిజిఎంఎస్ మిరుదొడ్డి ,టిజిఎంఎస్ దౌల్తాబాద్ ,టిజిఎంఎస్ జగదేవపూర్,టిజిఎంఎస్ ముట్రాజ్ పల్లి గజ్వేల్ మండల్ , టిజిఎంఎస్ కొండపాక, టిజిఎంఎస్ ముస్త్యాల చేర్యాల మండల్,టిజిఎంఎస్ మద్దూర్ .**

# విదేశీ ప్రతినిధుల పర్యటన

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....సదాశివపేట మండలం, సూరారం గ్రామంలో 25 మంది విదేశీ ప్రతినిధుల పర్యటించారు. తెలంగాణ రాష్ట్రంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరును సమీక్షంచేందుకు వివిధ దేశాలకు చెందిన ప్రతినిధుల బృందం శుక్రవారం పర్యటించారు. వారి వెంట తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ సృజన, అధికారులు వున్నారు.విదేశీ ప్రతినిధుల బృందానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు స్వాగతం పలికారు.పథకానికి అనుసంధానంగా గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించరూ బృందం సభ్యులు పథకానికి లబ్ధి పొందుతున్న గ్రామీణ కార్మికులతో మాట్లాడారు. ఉ



పాధి అవకాశాలు, వేతన చెల్లింపులు, మహిళల భాగస్వామ్యం వంటి అంశాలపై సమగ్ర సమాచారం సేకరించారు. వారు పథకం ద్వారా గ్రామీణ జీవన విధానంలో జరిగిన మార్పులను దగ్గరగా గమనించారు.పర్యటన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు విదేశీ బృందానికి నీటి సంరక్షణ, పల్లె ప్రగతి కింద చేపడుతున్న పనులపై, సామాజిక తనిఖీ పై వివరించారు.విదేశీ ప్రతినిధులు తెలంగాణలో పథకం అమలు పద్ధతులను మెచ్చుకున్నారు. ప్రత్యేకించి, డిజిటల్ మానిటరింగ్ విధానాలు, పారదర్శక చెల్లింపుల వ్యవస్థలు, మహిళల భాగస్వామ్యం వంటి అంశాలను వారు ప్రశంసించారు.



తెలంగాణలో పథకం గ్రామీణ అభివృద్ధికి ఒక ఆదర్శంగా నిలుస్తోందని వారు అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ఏ దేశాల్లో లేని ఈ ఉపాధి హామీ పథకం భారతదేశంలో మాత్రమే ఉన్నదని వారు ప్రశంసించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వందరోజుల పని కల్పించడ%శీ% గొప్ప విషయం అన్నారు. అంతకుముందు ఉపాధి హామీ పథకంలో చేసిన పనులతో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ను తిలకించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ పరితోష్ పంకజ్ ,అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి,అడిషనల్ కమిషనర్ శేషుకుమార్, మురళి , పిడి డిఆర్డిఏ జ్యోతి, అదనపు డి ఆర్ డి ఓ లు బాలరాజు, జంగారెడ్డి,









ఎన్జీవో ప్రతినిధులు వర్షిని, పంచాయతీరాజ్ రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కార మార్గాలు సులభం

● 90 శాతం భూ సమస్యలు మండల స్థాయి కార్యాలయంలోనే పరిష్కారం ● రైతులకు భూ హద్దులు పక్కగా నిర్ణయం

జహీరాబాద్ మేజర్ న్యూస్....భూ భారతి చట్టం అవగాహన సదస్సులలో కలెక్టర్ క్రాంతి వల్లూరు,జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి,అదనపు కలెక్టర్ మాధురి తో పాల్గొన్నారు.భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు.ఈ చట్టంలోని అంశాలపై గ్రామాలలో విస్తృతంగా చర్చిస్తూ, తోటి రైతులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. జహీరాబాద్ నియోజకవర్గంలోనీ కోహిర్,ఝురాసంఘం, న్యాలకల్ మండలలలో భూభారతి చట్టం అవగాహన సదస్సులలో అదనపు కలెక్టర్ మాధురి ,తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ భూభారతి చట్టంతో రైతులకు చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ ఓ ఆర్) చట్టం - 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలం లోపు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.సమస్య పరిష్కారం కాకుంటే కలెక్టర్ కు లేదా సీసీఎల్ఏ కు అప్పీల్ చేసుకోవచ్చని, ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా అందుబాటులో ఉంటుందని సూచించారు. ధరణి లో రెవెన్యూ కోర్టులను తొలగించడం వల్ల భూ వివాదాల విషయంలో రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ప్రస్తుత భూభారతి చట్టం ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులు పునరుద్ధరించిందని వివరించారు. భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదని రైతులు భావిస్తే అప్పీలు చేసుకోవచ్చని సూచించారు. ఆర్థిక స్థోమత లేని పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు. కాగా, ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో





రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న సాధాబైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు.వీటికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు వెలువడనున్నాయని తెలిపారు.సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రైతుల గురించి ఆలోచన చేస్తూ రైతు ప్రయోజనాలను కాపాడుతుందన్నారు.భూ భారతి చట్టం తో రైతులకు చాలా ప్రయోజనం కలుగుతుందని ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు.ఝురాసంగం మండలం, లో ఏర్పాటు చేసిన భూ భారతి కార్యక్రమం లో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ భూ భారతి చట్టం లో ఉన్న విధానాలను ప్రజలకు నివృతి చేయాలని తెలిపారు.జిల్లా అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ ధరణి పోర్టల్ ద్వారా ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొన్నారని, ఇప్పుడు ఈ భూ భారతి చట్టం ద్వారా అన్ని సమస్యలు సులభంగా పరిష్కరించడానికి అవకాశం ఉందన్నారు. భూ సమస్యలపై రైతులు మీ-సేవాలో దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు.ఈ సదస్సులలో ఆర్డీవో రాంరెడ్డి , తాసిల్దారు బాల శంకర్, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## “ఏఏఏ అబాకస్ 2.0” ఉచిత శిక్షణ యాప్ పోస్టర్ ఆవిష్కరణ



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.... విద్యార్థుల గణిత నైపుణ్యాలను పెంపొందించేందుకు రూపొందించిన “ఏఏఏ అబాకస్ 2.0” యాప్ ఉచిత శిక్షణ కార్యక్రమ పోస్టర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు శుక్రవారం నాడు అధికారికంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కార్యక్రమ వ్యవస్థాపకులు అడ్లగట్ల గంగాధర్ మాట్లాడుతూ, న్యూరో టెక్నాలజీ ఆధారంగా అభివృద్ధి చేసిన ఈ అబాకస్ యాప్ ద్వారా విద్యార్థులు తమ చేతివేళ్లపై వేగవంతంగా జమ, తీసివేత, గుణాకార, భాగాహార లెక్కలను శిక్షణ పొందగలుగుతారన్నారు. 10,000 వరకు సంఖ్యలను వేగంగా లెక్కించే సామర్థ్యం ఈ విధానంలో ఉందని వివరించారు.ఈ శిక్షణ శిబిరం పూర్తిగా ఆన్లైన్ ద్వారా నిర్వహించబడుతుంది. 2వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులు ఈ యాప్ ద్వారా లెవెల్-1 శిక్షణను ఉచితంగా పొందవచ్చునని తెలిపారు. యాప్ యాక్సెస్ కోసం కేవలం రూ.99 చెల్లించాల్సి ఉంటుంది.జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో గణితం పట్ల భయం పోయి, ఏకాగ్రత మరియు జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిఎంఓ వెంకటేశం , ఏఎంఓ (అకడెమిక్ మానిటరింగ్ ఆఫీసర్) బాలయ్య , జిసిడిఓ సుప్రియా , ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీ తాజుద్దీన్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా తీసుకువచ్చి, మద్దతు ధర పొందాలి

**– జిల్లాలోని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి – దళారులకు ధాన్యం విక్రయించవద్దు**
**– తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కన్స్యూమర్ ఫుడ్ అండ్ సివిల్ సప్లై – జాయింట్ సెక్రెటరీ ప్రియాంక అల**
**మెదక్ మండల కేంద్రంలో క్షేత్రస్థాయిలో కోమటూరు, రాజ్ పల్లి, బాలానగర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి, కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష**

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...రైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా తీసుకువచ్చి, మద్దతు ధర పొందాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కన్స్యూమర్ ఫుడ్ అండ్ సివిల్ సప్లై జాయింట్ సెక్రెటరీ ప్రియాంక ఆల తెలిపారు.శుక్రవారం మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా మెదక్ మండలంలో అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసికోమటూరు, రాజ్ పల్లి, బాలనగర్ కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలో డిఆర్డిఓ,సివిల్ సప్లై, వ్యవసాయ, మార్కెటింగ్ అధికారులతో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొనుగోళ్లు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, ఆదేశాల అనుసరిస్తూ సివిల్ సప్లై యంత్రాంగం మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని, తెలిపారు.కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లులి చేసినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో వేయింగ్ మిషన్స్ ,ప్యాడి క్లీనర్స్, మార్చురైజర్ రైజర్స్, టార్పోలిన్స్ అందుబాటులో ఉన్నాయన్నారు.కొనుగోలు చేసిన ధాన్యం వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని, లారీల సంఖ్య పెంచాలని, . ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో ట్యాబ్ ఎంట్రీ చేయాలని, రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు వెంట వెంటనే పడేలా చూడాలనిసివిల్ సప్లై అధికారులు ఆదేశించారు. ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్స్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు.క్షేత్రస్థాయిలో చిన్నచిన్న లోటుపాట్లను సవరించుకొని కొనుగోలులో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, డి ఎం సివిల్ సప్లై సురేష్ రెడ్డి,





పౌరసరఫరాల శాఖ. మేనేజర్ జగదీష్, డిసిఒ కరుణాకర్, సంబంధిత వ్యవసాయ మార్కెటింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# "భూ భారతితో భూ సమస్యల పరిష్కారం"

## - అవగాహన సదస్సులో సిద్దిపేట ఆర్డీఓ సదానందం

చేర్యాల : పెండింగ్ సాదాబై నామా దరఖాస్తులు నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతిలో పరి ష్కారం అవుతాయని సిద్దిపేట ఆర్డీవో సదానందం తెలిపారు. చేర్యాల మండల కేంద్రంలోని రెవెన్యూ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రైతు వేదిక వద్ద నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆర్డిఓ సదానందం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. ఏప్రిల్ 14 2025న భూభారతి చట్టం అమల్లోకి వచ్చిందని, పెండింగ్ సాదాబై నామా దరఖాస్తులు నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతిలో పరి ష్కారం అవుతాయని తెలిపారు. భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను రైతులకు వివరించారు. రెవెన్యు వ్యవస్థను బలోపేతం చేసేందుకు గ్రామాల్లో పరిపాలన అధికారులను నియమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. మనిషికి ఆధార్ కార్డులాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వార భూ అక్రమాలకు చెక్ పెట్టవచ్చని స్పష్టం చేశారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్లపై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైన అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్ళాల్సి ఉండేదన్నారు. తహసిల్దార్ స్థాయిలో కొన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని,




రెవెన్యు రికార్డులను తయారు చేసి ప్రతి సంవత్సరం గ్రామంలో డిస్ప్లే చేయడం జరుగుతుందన్నారు. భూభారతిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా-వెంకన్న, పిఎసిఎస్ చైర్మన్ మెరుగు కృష్ణ గౌడ్, చేర్యాల తహసీల్దార్ సమీర్ అహ్మద్ ఖాన్, చేర్యాల వ్యవసాయ అధికారి పులి భోగేశ్వర్, చేర్యాల ఆర్ఐ రాజేందర్ రెడ్డి, ఐలయ్య, మండల స్పెషల్ ఆఫీసర్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# తూప్రాన్ లో పశువులకు ఉచితంగా గాలి కొట్టు వ్యాధి రాకుండా టీకాలు

**- సుమారు 70 పైగా ఆవులు - 235 పైగా నల్ల పశువులకు ఉచితంగా టీకాలు**

**: జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ వెంకటయ్య ,తూప్రాన్ మండల పశు వైద్య అధికారి డాక్టర్ లక్ష్మి**

తూప్రాన్ మేజర్ న్యూస్ : ఉమ్మడి మండలంలోని తూప్రాన్ మనోరహాబాద్ మండలంలోని.రావెల్లి పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బాగంగా తూప్రాన్ మండలం రావెల్లి మన రాబాద్ మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం పశువులకు ఉచితంగా గాలి కొట్టు వ్యాధి రాకుండా టీకాలు ఉచితంగా చేయడం జరిగిందని డాక్టర్ మండల పశు వైద్య వైద్యాధికారి లక్ష్మి తెలిపారు, ముఖ్యఅతిథిగా జిల్లా పశువైద్య అధికారి పాల్గొని పశువులను ఎలా చూసుకోవాలి వాటికి ఎలాంటి సమయంలో రోగాలు రాకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తగా చూసుకోవాలని ఆయన తెలిపారు, పశువులు గాలి కుంటు వ్యాధి రాకుండా టీకాలు ఉచితంగా వేయడం వేశారు, సుమారుగా 70 పైగా ఆవులలో 235 కి పైగా నల్ల పశువులలో చెయ్యడం అన్నీ పశువులలో ,చూడి మరియూ పాలిచ్చే వాటిలోనూ కూడా టీకాలు వేసుకోవాలని డాక్టర్ వెంకటయ్య ,జిల్లా పశు వైద్య అధికారి పేర్కొన్నారు ఈ. కార్యక్రమంలోతూప్రాన్ మండల పశువు అధికారి.డాక్టర్ లక్ష్మీ గోపాలమిత్ర శ్రీనివాస్,సిబ్బంది కృష్ణ, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు,



# వికలాంగులకు సామూహిక భవనంకై ప్రభుత్వ స్థలం కోసం వినతి



చేర్యాల ,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో వికలాంగుల సామూహిక భవన నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం కేటాయించమని చేర్యాలకు వచ్చిన జనగామ జిల్లా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని పలువురు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...చేర్యాల,కొమురవెల్లి మద్దూరు దూల్మిట్ట ఈ నాలుగు మండలాలలోని వికలాంగులు పెన్షన్ పొందేవారు 1800 పైచిలుకు అలాగే పెన్షన్ పొందని వారు 600 మంది పైచిలుకు వికలాంగులు ఉన్నారన్నారు.ఈ నాలుగు మండలానికి చెందిన వికలాంగులమంతా కలిసి ప్రతినెల మా యొక్క సమస్యలపై ఇతరత్రా విషయాలపై చేర్యాల పరిధిలో దొరికిన చోటల్ల ఖాళీ ప్రదేశాలలో చెట్లల్లో పుట్లలో ఎండనక వానక అవస్థలు ఎల్లబోస్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతూ సమావేశాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు.వారికంటూ ప్రత్యేక స్థలం గాని భవనం కాని లేక ఇలా ప్రతినెలా గడుపుతూ ఉన్నందున వారికంటూ ప్రత్యేక స్థలాన్ని అయినా లేకుంటే ప్రభుత్వ భవనం అయినా కేటాయించి వికలాంగులకు ఇవ్వమని కోరారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రభుత్వ స్థలాన్ని వికలాంగులకు తప్పకుండా కేటాయిస్తానని అన్నాడు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వికలాంగ వేదిక సిద్దిపేట జిల్లా గౌరవ అధ్యక్షుడు పర్వతం మల్లయ్య,జిల్లా అధ్యక్షుడు ఆరగొండ మల్లేశం ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్,వి హెచ్ పి ఎస్ ఉమ్మడి వరంగల్ సీనియర్ నాయకుడు మోటం గణేష్ ఎన్ పి ఆర్ డి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు జేరిపోతుల నరసింహులు,ఎన్ పి ఆర్ డి ఇండియా చేర్యాల మండలం మహిళా అధ్యక్షురాలు మేకల అండాలు,చేర్యాల మండల అధ్యక్షుడు సింగారపు యాదగిరి, తెలంగాణ వికలాంగుల వేదిక సంఘం సభ్యులు ఏ మల్లేశం,సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభకు తాజా మాజీ ఎంపీపీ విరాళం



మద్దూర్/మేజర్ న్యూస్ : రేపు వరంగల్ లో బిఆర్ఎస్ తలపెట్టిన రజతోత్సవ సభ జన సమీకరణ కోసం మద్దూర్ మండల తాజా మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి ఒక లక్ష ఐదువేల రూపాయల ను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బి ఆర్ ఎస్ తలపెట్టిన రజతోత్సవ సభకు గ్రామాల నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వ వైకల్యాణాన్ని ప్రజలకు తీసుకెళ్లాలన్నారు.

# తూప్రాన్ మున్సిపల్ ఏఈ బాధ్యత స్వీకరించిన మధు



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ లో ఇటీవలే మున్సిపాలిటీలో ఇన్చార్జిగా పనిచేసిన.శ్రీకాంత్ తొలగించి తూప్రాన్ మున్సిపాలిటీ ఏఈ నియమించారు, పిఆర్ఏ ఏఈ మున్సిపాలిటీగా శుక్రవారం బాధ్యతలు పూర్తిస్థాయిలో సేకరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూప్రాన్ పట్టణంలోని వాటర్ సమస్య గాని పట్టణంలోని సమస్యలు నా దృష్టికి వస్తే వెంటనే పరిష్కరిస్తానని ఆయన పేర్కొన్నారు.

# వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**-మండల కేంద్రంలో వికలాంగులకు కమ్యూనిటీ భవనం నిర్మించాలి**
**- అంత్యోదయ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్లు**
**- రాజీవ్ యువ వికాసంలో 5శాతం ఇవ్వాలి**
**- జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లొ 150 రోజుల పనిదినాలు కల్పించాలి**
**: సిపిఎం జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి**



చేర్యాల మేజర్ న్యూస్ : అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అంత్యోదయ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసంలో 5శాతం ఇవ్వాలని, ఉపాధి హామీ పథకం లొ 150 రోజుల పనిదినాలు కల్పించాలనీ సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి డిమాండ్ చేశారు, శుక్రవారం రోజున వికలాంగుల సంఘం చేర్యాల మండలం అద్యక్షులు తుమ్మలపల్లి అనిల్ ఆద్వర్యంలో చేర్యాల మండలం లోని వికలాంగులు తాము ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాలని అన్నారు. వికలాంగులు చేసే పోరాటాలకు సీపీఎం పార్టీ మద్దతు తెలియజేయాలని , కొరుతు స్ధానిక సీపీఎం పార్టీ కార్యాలయం కు వచ్చి జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి కి వినతి పత్రం అందజేశారు, అనంతరం వారిని ఉద్దేశించి మల్లారెడ్డి మాట్లాడుతు.వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని అన్నారు. 16నెలల పాలనలో వికలాంగులకు ఇచ్చిన ఎ ఒక్క హామీని ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రశ్నించారు.16నెలల కాలంలో రాష్ట్రంలో 1,98,426 మంది ఆసరా పెన్షన్స్ రద్దు అయ్యాయని, ఇందులో 24378 మంది వికలాంగులు ఉన్నారని అన్నారు. రద్దు చేసిన పెన్షన్స్ వెంటనే పునరుద్దరణ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర బడ్జెట్లో వికలాంగుల పెన్షన్స్ పెంపు కోసం నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు.కొత్తగా దరఖాస్తూ చేసిన 24.85లక్షల పెన్షన్స్ వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.రాజీవ్ యువ వికాసం పథకంలో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, 25శాతం అదనంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సదరం సర్టిఫికెట్ ఉన్న ప్రతి వికలాంగునికి యూనిక్ డిసెబుల్డ్ ఐడి కార్డు జారీ చేయాలని డిమాండ్ చేశారు. 21రకాల వైకాల్యాలు కలిగిన వారికి సర్టిఫికెట్స్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా అమలు చేస్తున్నామని గొప్పలు చెప్పుతున్న ఆయుష్మాన్ భారత్ పథకం వికలాంగులకు ఉపయోగం లేదన్నారు. 42శాతం మందికి పథకం ఉందని తెలియకపోవడం దురదృష్టకరమణి అన్నారు. 80 శాతం మంది వికలాంగులకు ప్రభుత్వ ప్రయివేట్ భీమా సౌకర్యం లేదన్నారు.ఆయుష్మాన్ భారత్ లో వికలాంగులను చేర్చాలని అయన డిమాండ్ చేశారు.ఇందిరా మహిళా శక్తి పథకంలో 5 శాతం వికలాంగులకు కేటాయించాలని డిమాండ్ చేశారు, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయడానికి ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్ధానిక సంస్థల్లో వికలాంగుల కు ప్రాతినిధ్యం కల్పించేందుకు అసెంబ్లీలో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. చేర్యాల లో వారికీ కమ్యూనిటి భవనం నిర్మించాలనీ అయన డిమాండ్ చేశారు,అలాగే వికలాంగులు చేసే కార్యక్రమాలకు, పోరాటాలకు సిపిఎం పార్టీ తరుపున ఎల్లప్పుడూ అండదండలు, సహాయ సహకారాలు అందిస్తామని, వారూ చేసే పోరాటం లో భాగస్వామ్యం అవుతామని ఆయన వికలాంగులకు హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో సిపిఎం సిద్ధిపేట జిల్లా కమిటి సభ్యులు కొంగరి వెంకట్ మావో, చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్, బోయినీ మల్లేశం, తాడూరు నర్సింలు, యాడారం బ్రమ్మయ్య,వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్. ఏం.మను చౌదరి




మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : మద్దూర్ ,దూల్మిట్ట మండల కేంద్రాల్లోని తాజ్ మహల్ గార్డెన్ రైతు వేదికలలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూభారతి చట్టంపై అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మను చౌదరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎంతోమంది భూ సమస్యలు ఎదుర్కొంటున్న విషయాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం మేధావులు ప్రజలు ఇతరులందరితో చర్చించి సలహాలు సూచనలు స్వీకరించి ఏప్రిల్ 14 న భూభారతి చట్టం అమల్లోకి తెచ్చిందన్నారు. ఈ చట్టం లో అందరికీ అనుకూలంగా ఉండడం కోసం కొన్ని మార్పులు చేశారని సాధారణ తెల్ల కాగిత మీద భూవిక్రయాలు జరిగిన వాటి గురించి భూభారతిలో కొత్త చట్టం తీసుకొచ్చారని అన్నారు. రెవెన్యూ రికార్డులలో ఒకరి పేరు మీది ఇంకొకరికి రావడం వారసత్వపరమైన వాటికి ఈ చట్టం ప్రజలు బాధతో పాటు డాక్యుమెంట్ వెరిఫైయర్ చేసి ఇరు వర్గాలను పిలిపించి ఇద్దరి వద్ద డాక్యుమెంట్ వెరిఫై చేసి నిర్ణీత కాలంలో పరిష్కరించే అవకాశం ఈ చట్టం కల్పించింది అన్నారు. భూమికి సంబంధించిన ఎలాంటి విషయాలైనా జిల్లాలో ఆర్డీవో అదనపు కలెక్టర్ స్థాయిలో జరుగుతాయని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు భూమికి ఆధార్ కార్డు అని భూమి యొక్క హద్దులు జిపిఆర్ఎస్ లో పొందుపరిచే విధంగా ఒకటి ఇబ్బందిగా ఉంచడంలో ఈ చట్టం ఆధార్ కార్డు ఉపయోగపడుతుందని అన్నారు. ఇది భూ ఆక్రమణలకు చెక్కుపెట్టేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామ్మూర్తి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి, ఆయా మండలాల ప్రత్యేక అధికారులు మండల తహసిల్దార్లు ఎంపీడీవో పలువు ప్రజాప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాలుర వసతి గృహాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని దూల్మిట్ట మండల కేంద్రంలోని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ వారి బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి శుక్రవారం రోజున క్షేత్రస్థాయిలో సందర్శించారు. కొంత కాలంగా వసతి గృహం మూసివేశారని వీటికి కావలసిన రెండు గదులు, మైదానం చదును చేయడం, మరుగుదొడ్ల నిర్మాణం జరిపి వసతి గృహం వచ్చే అకాడమిక్ సంవత్సరం లో పునః ప్రారంభం చెయ్యాలని దుల్మిట్ట భూ భారతి అవగాహన సదస్సుకు విచ్చేసిన కలెక్టర్ కు స్థానిక ప్రజాప్రతినిధులు తెలపగా వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించి వసతి గృహానికి కావలసిన అన్ని సౌకర్యాలు రెండు గదులు, వాష్ రూమ్స్, మైదానం మరియు చుట్టూ పరిసరాలు శుభ్రం చేస్తానని హామీ ఇచ్చి వసతి గృహంలో స్థానిక విద్యార్థులు చేరే విదంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇంజనీర్ శాఖ అధికారులు వస్తారని వసతి గృహానికి కావలసిన అన్ని నోట్ చేసుకుని ఎస్టిమేట్ తయారు చేపించి పనులు యుద్ధ ప్రాతిపదకన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు . కలెక్టర్ వెంట ఆర్డీవో రామ్మూర్తి, తహసిల్దార్, ఎం పి డి ఓ, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# సరోజనమ్మ గుట్ట అభివృద్ధికి కృషి

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



రామచంద్రాపురం మేజర్ న్యూస్ : పటాన్ చెరు నియోజకవర్గ తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమెల గ్రామ పరిధిలోగల సరోజనమ్మ గుట్ట అభివృద్ధికి ప్రణాళిక రూపొందించినట్లు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం వివిధ శాఖల అధికారులు, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో కలిసి సరోజినమ్మ గుట్టను పరి శీలించారు. ప్రధానంగా గుట్టపై భక్తుల సౌకర్యార్థం మౌలిక వసతులతో పాటు, ప్రహరీ గోడ, సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. జీర్ణో ద్ధారణ దశలో ఉన్న ఏడు దేవాలయం సైతం పునర్నిర్మించనున్నట్లు తెలిపా రు. గుట్ట అభివృద్ధి కోసం సింహ అసోసియేట్స్ సంపూర్ణ సహకారం అందిస్తో ందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, రామచంద్రాపురం తహశీల్దార్ సంగ్రంరెడ్డి, మాజీ కౌన్సిలర్లు పట్లోళ్ల రవీందర్ రెడ్డి, సుచరిత కొమరయ్య, సింహ అసోసియేట్స్ చైర్మన్ నరసింహ, స్థానికులు పాల్గొన్నారు.

# స్టేట్ ర్యాంకర్లను సన్మానించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో సదాశివపేటలోని ఉజ్వల కళాశాల విద్యార్థులు జూనియర్ ఇంటర్ సిఈసి లో 489 మార్కులతో స్టేట్ 5వ ర్యాంకు సాధించిన ఆఫ్రా బేగం, సీనియర్ ఇంటర్ బీపీసీ లో 985 మార్కులతో టౌన్ ఫస్టు ర్యాంకు సాధించిన నేహ ఫిర్దోస్ ను, 950 మార్కులతో ఎంపీసీ లో టౌన్ ఫస్ట్ ర్యాంకు సాధించిన మోమినబేగంను, 939 మార్కులతో సీఈసీ లో టౌన్ ఫస్ట్ ర్యాంకు సాధించిన అక్షితను, మరియు టౌన్ టాపర్లుగా నిలిచిన విద్యార్థులందరిని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వారి క్యాంపు కార్యాలయంలో శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ జీవిత లక్ష్యాలకు అనుగుణంగా తమ ప్రణాళికలు ఉండాలని, తల్లిదండ్రులు యొక్క ఆశయాలను నెరవేర్చాలని, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ముందుకు సాగాలని విద్యార్థులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కూచి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ అమరేందర్ రెడ్డి, డైరెక్టర్లు ముద్దా నాగనాథ్, రఘువర్ధన్ రెడ్డి, కరస్పాండెంట్ పోల వెంకటేశం విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవు : ఎస్సై పోచయ్య




రేగోడు మేజర్ న్యూస్: జిల్లా అధికారుల ఆదేశానుసారం స్థానిక ఎస్సై పోచయ్య శుక్రవారం రేగోడు మండలం లోని పోచారం,టి లింగంపల్లి రహదారి లో స్థానిక ఎస్సై వాహనాల తనకి నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు తగు ధ్రువపత్రాలు వెంట ఉంచుకోవాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, నంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపిస్తే వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వారిపై చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

# మల్కాపూర్ తెర్ పోల్ కేంద్రల లో గ్రాడ్యుయేషన్ డే





కొండాపూర్ మేజర్ న్యూస్:- మండల పరిధి లోని తేర్ పోల్. మల్కాపూర్. గ్రామల లో ని అంగన్వాడి కేంద్రల లో శుక్రవారం గ్రాడిషన్ డే వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం అన్న ప్రసన్న గర్భిణీలకు శ్రీమంతలు ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలకు అసెస్మెంట్ కార్డు ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ విమల, మనీ, అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ మార్తమ్మ,విజయలక్ష్మి, వనిత, ప్రమీల మాలతి, సునీత, చిన్నారుల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సాంఘీక సంక్షేమ గురుకుల వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు స్థల పరిశీలన

## : తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి :అలుగు వర్షిణి , జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి, స్థానిక శాసన సభ్యులు , కవ్వంపల్లి సత్యనారాయణ

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సాంఘిక సంక్షేమ గురుకుల వ్యవసాయ కళాశాల ఏర్పాటు కోసం జిల్లా పరిధిలోని బెజ్జంకి మండలం తోటపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల కార్యదర్శి అలుగు వర్షిని, జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి, మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం రోజున స్థలాన్ని పరిశీలించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థ ద్వారా తోటపల్లి గ్రామంలో 100 కోట్ల రూపాయలతో వ్యవసాయ విద్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. స్థానిక శాశనసభ్యుల చొరువతో అన్ని పరిపాలన అనుమతులు పూర్తయ్యాయని, పది రోజుల్లో జిల్లా కలెక్టర్ భూమిని అందజేస్తారని మరొక పది, పదిహేను రోజులలో ముందస్తుగా 47 కోట్ల రూపాయల వ్యయాన్ని వెచ్చించి కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని తెలిపారు. ఈ కళాశాలను అత్యాధునిక టెక్నాలజీతో ఏర్పాటు చేస్తామని, తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల సంస్థలలో చదివిన విద్యార్థులకు ఈ కళాశాలలో 75% రిజర్వేషన్ కల్పించడం జరుగుతుందని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ



సాంఘిక సంక్షేమ గురుకుల వ్యవసాయ విద్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు సహకరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి అలుగు వర్షినికి, జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు.

## భారత రాష్ట్ర సమితి రజతోత్సవ భాహిరంగ సభను విజయ వంతం చేయండి : జిన్నారం వెంకటేష్ గౌడ్



జిన్నారం మేజర్ న్యూస్:ఈ నెల 27 వరంగల్ లో బి ఆర్ స్ పార్టీ భాహిరంగ సభను విజయవంతం చేయాలనీ రాష్ట్ర నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నల్తూరు గ్రామం పార్టీ ఆఫీసులో నాయకులు,కార్యకర్తలతో కలిసి పిలుపు ఇచ్చారు. బి ఆర్ స్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై ఈ సభను విజయవంతం చేయాలనీ పిలుపు ఇచ్చారు. మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరగనున్న రజతోత్సవ సభను పార్టీ శ్రేణులు గులాబీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లి విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ పార్టీ అధ్యక్షులు రాజేష్, శివరాజ్, నరేందర్, ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు, జనర్దన్, శ్రీనివాస్ రెడ్డి, రాజు, రామకృష్ణ, కదీర్, శ్రీనివాస్ గౌడ్, సింహ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, బ్రాహ్మందర్, శాంతవర్మ రెడ్డి, కృష్ణ గౌడ్, సత్యనారాయణ గౌడ్, కావాలి శ్రీనివాస్, బాలు, వెంకటేష్, బాలేష్, దేవా వెంకటేష్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుంది

## ◆ రైతు సంక్షేమ కోసం అహర్నిశలు కృషి : శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు.

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి... రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగానిలుస్తూ వారి సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తుందని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. శుక్రవారం మెదక్ మండలంలోని రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , అదనపు కలెక్టర్ నగేష్ ,మెదక్ ఆర్డిఓ రమాదేవి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో ఆయన పాల్గొన్నారు.శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, రైతుల ఎడ్ల బండి ద్వారా ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. గతంలో తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పట్వారి వ్యవస్థ ఉండేదని అప్పుడు సంవత్సరానికి ఓసారి జమాబంది చేసి భూముల వివరాలు పకడ్బందీగా పహణిలో నమోదు చేసేవారని అన్నారురైతులు తల్లిదండ్రులు తరువాత భూ మాతను



నమ్ముకోవడం జరుగుతుందని తెలిపారు. అలాంటి భూములకు ప్రజలకు హక్కులు లేక ధరణిలో చాలా ఇబ్బందులు పడ్డారని అన్నారు. దరణిలో జరిగిన పొరపాట్లను పరిష్కరించే అధికారం అధికారులకు లేకపోవడం వల్ల సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని అందువల్ల నానా అవస్థలు పడుతూ కోర్టుల చుట్టూ తిరిగి తిరిగి నానా అవస్థలు పడ్డారని తెలిపారు. ధరణి స్థానంలో నూతన చట్టాన్ని తేవడానికి ప్రభుత్వం నిపుణులతో కమిటీని వేసి అన్ని రాష్ట్రాల్లో పరిశీలించి రైతులకు సులువైన చట్టాన్ని అందుబాటులో తెచ్చినట్లు తెలిపారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పనకు రాష్ట్ర వ్యాప్తంగా



నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని రైతు సదస్సులు నిర్వహిస్తూ రైతుల నుండి సలహాలు సూచనలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు నుండి వచ్చిన సలహాలు, సూచనలు భూ భారతి చట్టంలో పొందుపరచడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వీఆర్వోల నియమించి గ్రామ రెవెన్యూ అధికారులను తీసుకోనున్నట్లు తెలిపారు. తద్వారా భూముల హక్కులు సులువుగా రైతుకు తీసుకోవడానికి వెసులుబాటు కల్పించేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తుందని అన్నారు. రైతు ప్రభుత్వంగా రైతులకు అన్ని రకాలుగా అన్ని అండదండలు అందిస్తూ ఎవరైతే భూములు కొనుగోలు చేసి పట్టాలు రాక ఇబ్బందులు. పడే వారి సమస్యలు పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితులు బాగా లేకున్నా ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతులకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ లిభూ భారతితో రైతుల భూములకు పటిష్ట రక్షణ కలుగుతుందనిపట్టాలు రావడం వల్ల రైతు భరోసా, రైతు బీమా బ్యాంకు రుణాలు వస్తాయని తెలిపారు. రైతులు గ్రామాలలో భూ భారతి చట్టంపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మే మాసంలో మన జిల్లాలో ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసి భూ సమస్యలు పరిష్కారం. కొరకు రైతు సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. భూభారతి చట్టం జూన్ రెండో తేదీ నుంచి అమల్లోకి రానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం



దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యక్రమంలో శుక్రవారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన దుబ్బాక నియోజకవర్గంలో ని వివిధ మండలాలకు మంజూరైన ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ చెక్ లను దుబ్బాక కాంగ్రెస్ పార్టీ కాంప్ కార్యాలయంలో పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. మిరుదొడ్డి. అక్బర్ పేట భూంపల్లి. మండలాలకు చెందిన 122 మంది లబ్ధిదారుల కు 37 లక్షల 94 వేల 500 రూపాయలు విలువ గల చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక పుణ్య కార్యక్రమం అని అనేక మంది పేద ప్రజలు డబ్బులు లేక ఆస్పత్రుల్లో ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారిని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద పేద ప్రజల ప్రాణాలను రక్షిస్తుందనితెలిపారు. దుబ్బాక నియోజకవర్గంలో ఎంతో మంది పేద మధ్య తరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరంగా మారిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక అక్బర్పేట భూంపల్లి మిరుదొడ్డి. మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు. ప్రజా ప్రతినిధులు తాజామాజీ సర్పంచ్ లు. అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డిజిటల్ లైబ్రరీని నిరుద్యోగ యువత

## సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

### : మెదక్ జిల్లా కేంద్రంలో గ్రంథాలయంలో నూతనంగా డిజిటల్ లైబ్రరీ విభాగాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి



మెదక్ మెజార్ న్యూస్ ప్రతినిధి....డిజిటల్ లైబ్రరీని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు.శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలో గ్రంథాలయంలో నూతన డిజిటల్ లైబ్రరీని విభాగాన్ని జిల్లా కలెక్టర్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డితో కలిసి ప్రారంభించారు. లైబ్రరీని పరిశీలించి ఇంటర్నెట్ సౌకర్యం, వసతులు గురించి ఆరా తీశారు. కలెక్టర్ స్వయంగా కంప్యూటర్ ఆన్ చేసి ఇంటర్నెట్ వసతిని పరిశీలించడం జరిగింది.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... డిజిటల్ లైబ్రరీని ప్రారంభించడం ద్వారా, ప్రజలకు సమాచారం మరియు విద్యా వనరులను అందించడం ద్వారా, వారి జ్ఞానాన్ని పెంచడానికి సహాయపడుతుంది. పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థులు, నిరుద్యోగ యువత కోసం ఇంటర్నెట్ సేవలతో కూడిన డిజిటల్ లైబ్రరీకి పది కంప్యూటర్లతో డిజిటల్ లైబ్రరీని నెలకొల్పామన్నారు.., పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న నిరుద్యోగులు నగరానికి వచ్చి జిల్లా కేంద్ర గ్రంథాలయ సేవలను వినియోగించుకుంటున్నారన్నారు. ప్రస్తుతం డిజిటల్ లైబ్రరీ కూడా అందుబాటులోకి వచ్చినందున పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ మరింత మంది పోటీ పరీక్షలలో ప్రతిభ కనబరచాలని కలెక్టర్ ఆకాంక్షించారు.పోటీ పరీక్షలు, వివిధ ఉద్యోగ నియామకాలకు సంబంధించిన పరీక్షల మెటీరియల్ ను ఆన్లైన్ ద్వారా సేకరించుకునేందుకు డిజిటల్ లైబ్రరీ ద్వారా వీలు కలిగిందన్నారు.గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి మాట్లాడుతూ మెదక్ జిల్లా గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలుగా తీర్చిదిద్దుతున్నట్లు విద్యార్థులు, నిరుద్యోగ యువతకు అవసరమైన మరిన్ని బుక్స్, జర్నల్స్ ను సమకూర్చడంతో . యువతీ యువకులు పోటీ పరీక్షలలో ప్రతిభను చాటి వివిధ శాఖలలో ప్రభుత్వ కొలువులు సాధిస్తున్నట్లు వివరించారు. రానున్న రోజుల్లో గ్రంథాలయాలు మరింత అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తామని చిలుమల సుహాసిని రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సెక్రెటరీ వంశీకృష్ణ, సిబ్బంది నరేందర్ రెడ్డి, శంకర్, యాదగిరి, మురళి, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి దేశానికే రోల్ మోడల్ ఎమ్మెల్యే

**- రైతులు, ప్రజలు భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ చట్టం - అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం : మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు**





హవేలీ ఘనాపూర్ మేజర్ న్యూస్....హవేలీ ఘన్పూర్ మండలం రైతు వేదికలో భూభారతి అవగాహన సదస్సులో . జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, తాసిల్దార్ సింధూ రేణుక, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో ఎమ్మెల్యే పాల్గొన్నారుఈ సందర్భంగా భూభారతి- నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. లిఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్ధకత ఏర్పడుతుందని అన్నారు.రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో గ్రామ పరిపాలన అధికారులను ప్రభుత్వం నియమిస్తుందని తెలిపారు.భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు.


తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి దేశానికే రోల్ మోడల్ అని అన్నారు. భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.లిఈ సదస్సులో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రైతులు, ప్రతి ఒక్కరికీ నూతన చట్టం భూభారతి, దానిలోని అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జిల్లా స్థాయిలో రైతులకు, ప్రజలకు లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా న్యాయపరమైన సేవలు అందిస్తామన్నారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని కలెక్టర్ అన్నారు.ఇంతకు ముందు ఉన్న ధరణిలో కోల్పోయిన హక్కులు, కొత్త చట్టంలో ఎలాంటి హక్కులపై అవగాహన కల్పించేందుకు ఈ సదస్సులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# మండలం లో విదేశీ ప్రతినిధుల పర్యటన

**- సదాశివపేట మండలం, సూరారం గ్రామంలో 25 మంది విదేశీ ప్రతినిధుల పర్యటన**
**- విదేశీ ప్రతినిధులకు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఈజిఎస్) అమలు తీరును సమీక్షంచేందుకు సదాశివపేట మండలం, సూరారం గ్రామంలో 25 మంది విదేశీ ప్రతినిధుల బృందం శుక్రవారం పర్యటించారు. వారి వెంట తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ సృజన, అధికారులు వున్నారు. విదేశీ ప్రతినిధుల బృందానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు స్వాగతం పలకడం జరిగింది. పథకానికి అనుసంధానంగా గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి, బృందం సభ్యులు పథకానికి లబ్ధి పొందుతున్న గ్రామీణ కార్మికులతో మాట్లాడడం జరిగింది. ఉపాధి అవకాశాలు, వేతన చెల్లింపులు, మహిళల భాగస్వామ్యం వంటి అంశాలపై సమగ్ర సమాచారం సేకరించారు. వారు పథకం ద్వారా గ్రామీణ జీవన విధానంలో జరిగిన మార్పులను దగ్గరగా గమనించారు. పర్యటన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు విదేశీ బృందానికి నీటి సంరక్షణ, పల్లె ప్రగతి కింద చేపడుతున్న పనులపై, సామాజిక తనిఖీ పై వివరించారు. విదేశీ ప్రతినిధులు తెలంగాణలో పథకం అమలు పద్ధతులను మెచ్చుకున్నారు. ప్రత్యేకించి, డిజిటల్ మానిటరింగ్ విధానాలు, పారదర్శక చెల్లింపుల వ్యవస్థలు, మహిళల భాగస్వామ్యం వంటి అంశాలను వారు ప్రశంసించారు. తెలంగాణలో (ఎంజిఎన్ఆర్ఈజిఎస్) పథకం గ్రామీణ అభివృద్ధికి ఒక ఆదర్శంగా నిలుస్తోందని వారు అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ఏ దేశాల్లో లేని ఈ ఉపాధి హామీ పథకం భారతదేశంలో మాత్రమే ఉన్నదని వారు ప్రశంసించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వందరోజుల పని కల్పించడం గొప్ప విషయం అన్నారు. అంతకుముందు ఉపాధి హామీ పథకంలో చేసిన పనులతో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ను తిలకించారు.





ఈ కార్యక్రమంలో ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, అడిషనల్ కమిషనర్ శేషుకుమార్, ఎస్పిఎం మురళి, పిడి డిఆర్డిఏ జ్యోతి, అదనపు డిఆర్డిఓ లు బాలరాజు, జంగారెడ్డి, ఎన్జీవో ప్రతినిధులు వర్షిని, పంచాయతీరాజ్ రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం మీ సేవలు కేంద్రాలు నిర్వహించాలి : తహసిల్దార్ అశోక్



కొండాపూర్ మేజర్ న్యూస్:- కొండాపూర్ మండల పరిధిలోని మీసేవ కేంద్రాలు వినియోగదారులకు ఎప్పటికీ అందుబాటులో ఉండాలని సమయపాలన పాటించాలని తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో తహసిల్దార్ అశోక్ మీసేవ నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రం కొండాపూర్. మల్కాపూర్ లో మీసేవ కేంద్రాలు ఉన్నాయని ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు మాత్రమే వినియోగదారుల నుండి తీసుకోవాలన్నారు. దరఖాస్తు దారాల నుండి వచ్చే దరఖాస్తులను జాప్టన్ చేయకుండా ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేసి సంబంధిత డాక్యుమెంట్లను తాసిల్దార్ కార్యాలయానికి పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది. రమేష్. ఆంజనేయులు. మీసేవ నిర్వాహకులు మన్సూర్. వినోద్. లక్ష్మణ్. పాల్గొన్నారు

# గుర్తు తెలియని వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య



పాపన్నపేట మేజర్ న్యూస్: గుర్తు తెలియని వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రం పాపన్నపేటలో శుక్రవారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపిన ప్రకారం...ఓ గుర్తు తెలియని వ్యక్తి పాపన్నపేట గ్రామ శివారులో ఓ చెట్టుకు ఉరి వేసుకొని ఉండటాన్ని శు క్రవారం అటుగా వెళ్లిన స్థానికులు గమనించారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.వ్యక్తి వయస్సు సుమారు 30-40 ఏళ్ల మధ్య ఉంటుందని ఒంటిపై కుంకుమ రంగు షర్టు, నలుపు గ్రే రంగు ప్యాంటు ధరించి ఉంది.సుమారు పది- పదిహేను రోజుల క్రితం ఉరి వేసుకొని మృతి చెంది ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు.పంచనామా నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.సంబంధీకులు ఎవరైనా ఉంటే మెదక్ గ్రామీణ సీఐ రాజశేఖర్ రెడ్డి సెల్ 8712657916, ఎస్సై శ్రీనివాస్ గౌడ్ సెల్ 8712657920 ఫోన్ చేయాలని సూచించారు.

# ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి



పాపన్నపేట మేజర్ న్యూస్: ప్రమాదవశాత్తు నీట మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఏడుపాయల ఆలయ సమీపంలో చెక్ డాం వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు...నాగర్ కర్నూలు జిల్లా కొత్తపల్లి మండలం మరికల్ గ్రామానికి చెందిన దేవరపాగ వీరస్వామి (40) గత కొన్ని సంవత్సరాలుగా రామచంద్రపురం మండలంలో ఉంటూ పెయింటర్ గా పనిచేస్తున్నాడు. శు క్రవారం ఓ విందు నిమిత్తం కుటుంబంతో కలిసి ఏడుపాయలకు వచ్చారు. స్నానం చేసేందుకు ఆలయ సమీపంలో ఉన్న చెక్ డాం వద్దకు వెళ్లి స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు నీట మునిగి పోయాడు. అక్కడే ఉన్న కుటుంబీకులు గమనించి కాపాడే యత్నం చేశారు.పోలీసులకు సమాచారం అందించగా వారి ఘటన స్థలానికి చేరుకొని గజ ఈతగాలతో నీటిలో గాలించగ మృతదేహం లభ్యం అయింది మృతదేహాన్ని పంచనామ నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించి భార్య మల్లీశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా ం ప్రభుత్వ పాఠశాల వెలుగులు

సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్....సంగారెడ్డి జిల్లా, పోతిరెడ్డిపల్లి గ్రామం ఇక్కడి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఇటీవలి కాలంలో ఆశ్చర్యకర మార్పులకు వేదికవుతోంది. సాధారణంగా ప్రభుత్వ పాఠశాలలంటే అందరికీ ఒక చిత్తశుద్ధి తక్కువగా కనిపించే దృశ్యమే మదిలోకి వస్తుంది. కానీ, ఇక్కడి పరిస్థితి తలకిందులైంది. పాఠశాల హెచ్ఎం విద్యాసాగర్ కలలు కన్నాడు %-% ప్రభుత్వ విద్యారంగాన్ని ఉన్నత ప్రమాణాలకు చేర్చాలన్నది ఆయన లక్ష్యంగా చేసుకున్నారు. ఆ కలను కార్యరూపంలోకి తేవడంలో కెరియర్ నిర్మాణ సంస్థ కీలక పాత్ర పోషించింది. వారి సహకారంతో రూ.60 లక్షల వ్యయంతో పాఠశాల అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా ఆధునిక తరగతి గదులు, సాంకేతిక సౌకర్యాలు, విద్యా సరఫరాలు, పాఠశాల ఆవరణ నిర్మాణం మొదలైనవి అందుబాటులోకి వచ్చాయి. ఈ మార్పుల ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. పాఠశాల వైభవాన్ని చూశాక స్థానికులు, ఉద్యోగులు తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లు మర్చిపోయి ఇక్కడ చేర్పించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.విద్యాసాగర్ మాట్లాడుతూ, “మనకు సహకరించాలన్న మంచి మనసున్న సంస్థలతో కలిసి పనిచేస్తే ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా నిలుస్తాయి,” అన్నారు.ఈ కథనం, ఒక ప్రభుత్వ పాఠశాల మార్చే శక్తి ఎవరైనా కలలు కన్నా సాధ్యమేనన్న నమ్మకాన్ని ఇస్తోంది. పోతిరెడ్డిపల్లి స్కూల్ మార్పు,



రాష్ట్రంలోని ఇతర ప్రభుత్వ పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తోంది.